క్లుప్తంగా

మహాలక్ష్మి అమ్మవారి సేవలో మంత్రి రోజా



మంత్రి ఆర్‌కే రోజాకు ప్రసాదాలు అందిస్తున్న అర్చకులు

నిండ్ర: మండలంలోని కేఆర్ పాళెంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారిని బుధవారం మంత్రి రోజా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రి రోజాకు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రికి వేద పండితులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, సర్పంచ్ గౌరి, నాయకులు దామోదరం, శేఖర్, వేణురాజు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఈఓ రాజేంద్రప్రసాద్

పాలసముద్రం : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన ఎల్ఎన్ పురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రోజూ మెనూ ప్రకారం విద్యార్థులకు ఉడికిన గుడు, చిక్కీ, తాజా కూరగాయలతో తయారు చేసిన భోజనం అందించాలని సూచించారు. జగనన్న గోరుముద్ద పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లత, సీఆర్పీ మునిరాజ్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్‌ను 50 శాతం తగ్గించాలి



పుత్తూరు: సమావేశమైన ఆటో యూనియన్ నాయకులు

పుత్తూరు రూరల్: ఆటోలకు భారీగా పెంచిన ఇన్సూరెన్స్‌ను 50 శాతానికి తగ్గించాలని ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.శివ కోరారు. బుధవారం పుత్తూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారీగా పెంచిన ఇన్సూరెన్స్ మొత్తాలను చెల్లించలేక ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లను, ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహేష్, దండపాణి, కాటయ్య, పశుపతి, మురళి, రమేష్, తంగరాజ్, రాజా, రాజేంద్ర పాల్గొన్నారు.


పళ్లికొండేశ్వరుని సేవలో న్యాయమూర్తులు



జడ్జిలకు ప్రసాదాలు అందిస్తున్న ఆలయ చైర్మన్

నాగలాపురం: మండలంలోని ప్రసిద్ధ సురుటుపల్లి పళ్లికొండేశ్వరస్వామి వారిని బుధవారం తమిళనాడు రాష్ట్రం పొన్నేరి సివిల్ న్యాయమూర్తి అయ్యప్ప, ఊత్తుకోట న్యాయమూర్తి సెంతామిగు సెల్వం దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ ఏపీఎం మునిచంద్ర శేఖర్‌రెడ్డి, ఈఓ రామచంద్రారెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించగా, చైర్మన్ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

స్విమ్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు



స్విమ్స్ డైరెక్టర్ ఆర్‌వీ కుమార్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

తిరుపతి తుడా: స్విమ్స్ యూనివర్సిటీలో ఇటీవల ఉద్యోగ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ 100 శాతం అమలు చేశారని టీటీడీ, స్విమ్స్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు పరమశివన్, ఎం.ప్రసాదరావు, అమర్‌నాథ్ హర్షం వ్యక్తం చేశారు. వారు బుధవారం స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ పదోన్నతుల్లో రిజర్వేషన్‌ను పక్కాగా అమలు చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. స్విమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

నేతన్నలకు అండగా ప్రభుత్వం

- మంత్రి ఆర్‌కే రోజా

పుత్తూరు రూరల్: రాష్ట్రంలోని నేతన్నలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. బుధవారం ఆమె పుత్తూరు మున్సిపాలిటీలోని 7వ వార్డులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ గత ప్రభుత్వం మరమగ్గాల విద్యుత్ సర్వీసుల కేటగిరీలను మార్పు చేయడం ద్వారా విద్యుత్ చార్జీలు పెరిగాయని తెలిపారు. దీంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేతన్నల గురించి ఇటీవల నగరి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదే నగరి వేదికపై నుంచి సీఎం మాట్లాడుతూ విద్యుత్ డ్యూటీని విత్‌డ్రా చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు.

పవర్‌లూమ్స్ కార్మికులకు పింఛన్..

50 ఏళ్లు నిండిన పవర్‌లూమ్స్ కార్మికులకు సైతం పింఛన్లు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు మంత్రి రోజా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చినట్లు చెప్పారు. నేడు అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నాయని చెప్పారు. అవ్వా పెన్షన్ అందిందా? అక్కా చేయూత అందిందా? ఆరోగ్యశ్రీ పథకం ఆదుకుందా? అమ్మఒడి చదువు అందిస్తోందా అంటూ ఆరా తీశారు. అంతా అన్నీ అందుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ద్వారా లక్షల్లో లబ్ధి చేకూరుతోందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల ప్రత్యేక నిధులు అందుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు. ప్రజలకు వందశాతం సంక్షేమం, అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతో నేటి ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమాలు ఇలానే కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎంగా గెలిపించుకోవల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. జగనన్న సైనికురాలు అయిన తనను నగరి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి రోజా సోదరుడు వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎన్‌రెడ్డి, చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలీప్, కౌన్సిలర్లు ఏకాంబరం, నరసింహులు, పవన్‌కుమార్, జానకి నడీ, గుణ, షకీలా, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్, సింగిల్‌విండో ప్రెసిడెంట్స్ శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు లారీమోహన్, జయచంద్ర, తిరునావక్కరుసు, ప్రసాద్, వెంకటేశన్‌రెడ్డి, గోపి, ఈశ్వరయ్యయాదవ్, కుట్టి, చిరంజీవి, చక్రి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి రోజా, సెల్వమణి, నాయకులు

52 మందికి కంటి ఆపరేషన్లు



కంటి ఆపరేషన్లు చేసుకున్న వారితో వైద్యులు

పుత్తూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 52 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినట్లు వడమాలపేట పీహెచ్‌సీ డాక్టర్ చక్రపాణి తెలిపారు. డాక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో మొత్తం 2872 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 97 మందికి ఆరోగ్యశ్రీ కింద వివిధ ఆపరేషన్లు చేయించినట్లు వివరించారు. అలాగే వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా 258 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 52 మందికి తిరుపతి అరవింద కంటి ఆస్పత్రి వారిచే ఆపరేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆపరేషన్లు చేసుకున్న వారిని వారి వారి స్వగ్రామాలకు చేర్చినట్లు చెప్పారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో సీహెచ్‌ఓ పురుషోత్తంరెడ్డి, సూపర్ వైజర్ చంద్రమోహన్, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్ సిబ్బంది, ఆశావర్కర్లు ప్రధాన భూమిక పోషించినట్లు వెల్లడించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారి వసంతి

పాలసముద్రం : ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పు వల్ల వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు మోహన్‌కృష్ణ, వసంతి తెలిపారు. బుధవారం పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పు చోటు చేసుకున్న నేపథ్యంలో గ్రామాల్లో అంటు వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. అందువల్ల గ్రామాల్లో ఆశా కార్యకర్తలు అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరం వంటివి రెండు, మూడురోజులు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గర్భిణులు ప్రసవం వరకు వారికి అందుబాటులో ఆశావర్కర్లు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, మురళి, సీహెచ్‌ఓ జ్ఞానశేఖర్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీమద్భాగవతంతో ఆధ్యాత్మిక జ్ఞానం

- శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి
- ముగిసిన భాగవత సప్తాహ మహోత్సవం



శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డితో భాగవత భక్త సమాజ బృందం సభ్యులు

సత్యవేడు: భగవంతుడు మన మనస్సులోకి ప్రవేశించేందుకు అవసరమైన ఆధ్యాత్మిక మార్గాలను తెరిచి, మనశ్శాంతిని, ఆనందాన్ని అందించి, చివరకు ముక్తి వైపు నడిపించే శక్తి శ్రీమద్భాగవతానికి ఉందని శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అన్నారు. శ్రీసిటీలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో భాగవత సప్తాహ మహోత్సవం బుధవారంతో దిగ్విజయంగా ముగిసింది. ఆలయ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీసిటీ సౌజన్యంతో, భాగవత భక్తి సమాజ సభ్యులు ఈనెల 19న భాగవత సప్తాహ మహోత్సవం ప్రారంభించారు. 25 మంది సభ్యుల బృందం వారం రోజుల పాటు ఉదయం 6 నుంచి సాయంత్రం 6.30 వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో 12 స్కంధాలతో కూడిన భాగవత శ్లోకాలను పఠించారు.

శ్రీమద్భాగవత సప్తాహం.. ఆనందకరం..

ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన చేసే క్రమంలో భాగవత వైశిష్ట్యాన్ని వివరిస్తూ రాష్ట్ర మంతటా ప్రతి నెలా భక్తులు కోరిన చోట వైఎస్సార్ జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన భాగవత భక్త సమాజ బృందం సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 366 సప్తాహాలు పూర్తి చేయగా శ్రీసిటీలో 367వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ భాగవత భక్త సమాజ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీసిటీలో శ్రీమద్భాగవత సప్తాహం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. భాగవత సప్తాహం మన సమాజానికి అత్యంత ప్రయోజనకరమైన యజ్ఞం వంటిదన్నారు. భాగవత భక్త సమాజ సభ్యులను శ్రీసిటీ ప్రతినిధులు మధురెడ్డి, శాస్త్రి తదితరులు శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్

పాలసముద్రం : మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ ప్రేమ్‌రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏపీఓ మార్గరేట్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఏపీఓ ప్రతి గ్రామాలకు వెళ్లి ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించి కూలీల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతగా చేయించాల్సిన బాధ్యత సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్లపైనే ఉందన్నారు. ముఖ్యంగా కాలువ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పండ్లతోటల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో జేఈ అనూష, ఉపాధిహామీ సిబ్బంది, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సాతంబేడులో వేంకటేశ్వరాలయ నిర్మాణం



భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

వరదయ్యపాళెం: మండలంలోని సాతంబేడు దళితవాడలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు రూ.10లక్షలు మంజూరు చేశారు. సనాతన హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్న టీటీడీ నిర్ణయం అభినందనీయమని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగా సాతంబేడు దళితవాడలో ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, సర్పంచ్ చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడి రైతులకు దసరా బోనస్

పుత్తూరు రూరల్: జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా మహిళా పాడి రైతులకు దసరా పండుగను పురస్కరించుకుని లీటరుపై 50 పైసల వంతున బోనస్ ఇచ్చినట్లు పుత్తూరు రూట్ ఆఫీసర్ కె.సునీల్‌దత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనస్ మొత్తాన్ని ఏఎంసీయూల ద్వారా అమూల్ డెయిరీకి పాలు పోస్తున్న రైతుల డీసీసీ బ్యాంకు అకౌంట్‌లో జమ చేసినట్లు వెల్లడించారు. వచ్చే దసరా నాటికి రైతులు పాల ఉత్పత్తిని రెట్టింపు చేసి బోనస్‌లు అందుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాల లబ్ధిని వివరించండి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి

శ్రీరంగరాజపురం : సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపైన ఉందని జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 99 శాతం హామీలను నెరవేర్చిందని, చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు, అలాగే చంద్రబాబు ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి శ్రీరంగరాజపురం సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్యకర్త పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేయాలన్నారు. గ్రామాల్లో నాయకులు విభేదాలను పక్కన పెట్టి కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు అంతా కలిసి కట్టుగా పార్టీ కోసం పని చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, బాబు, బాలకృష్ణయాదవ్, హరిరెడ్డి, రఘు, కరుణాకర్, రాము, యుగంధర్, రామచంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లియల్లమ్మ తల్లి గ్రామోత్సవం



మహిషాసుర మర్దినిగా దర్శనమిస్తున్న అల్లియల్లమ్మ తల్లి

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో కొలువైన అల్లియల్లమ్మ తల్లి దసరా నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకరణలో పురవీధుల్లో భక్తులను కటాక్షించారు. ఆలయ ధర్మకర్తలు రవీంద్రరెడ్డి, పార్థసారథి రెడ్డి, గుణశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేపట్టారు. అనంతరం మేళతాలాలు, విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయం ప్రకారం అమ్మవారి జన్మస్థలం నుంచి ప్రత్యేకంగా గెరిగెను నిలిపి, పంబ వాయిద్యాలతో గ్రామస్తులు, భక్తులు గెరిగెను ఆలయం వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాదాపు వెయ్యి మందికి రూపకుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం అల్లియల్లమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని పలు రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక వాహనంపై గ్రామస్తులు పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం, నిర్వాహకులు, భక్తులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హరి

పుత్తూరు రూరల్: గ్రామదేవత ఆరేటమ్మ ఆలయంలో పొంగళ్లు పెట్టుకోవడానికి ప్రత్యేక షెడ్డు నిర్మాణానికి బుధవారం వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పలువురు దాతల ప్రోత్సాహం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఆరేటమ్మ ఆలయంలో దాతలు కె.చంద్రశేఖర్‌రెడ్డి, అనిత దంపతులు రూ.3.50 లక్షలతో షెడ్డు నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పాలకమండలి సభ్యులను అభినందించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎ.హరి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, నాయకులు శివ, కుట్టి, చిరంజీవి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత



వైద్యశిబిరాన్ని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి

నగరి : ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించేందుకే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరాలకు ఎక్కువమంది విచ్చేస్తున్నందున, వారిని నియంత్రించడానికి మున్సిపల్, వైద్యసిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. వైద్యసేవలు అందుకున్న ప్రతి ఒక్కరికీ సంబంధిత బ్యాగుల్లో మెడిసిన్ ఇచ్చి పంపాలని వైద్యసిబ్బందికి సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బాలన్ మాట్లాడుతూ వైద్య రంగంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఏకాదశి ఉత్సవం



తిరుచ్చిపై కల్యాణ వేంకటేశ్వరుడి కటాక్షం



నాగలాపురంలో..

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ ప్రసిద్ధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఏకాదశి ఉత్సవం వేడుకగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచి నిత్యపూజా కైంకర్యాలను అర్చకులు పూర్తి చేశారు. ఏకాదశి గడియల్లో అర్చన పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చారు. స్వామివారు తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి నైవేద్య సమర్పణ చేశారు. ఆలయ అధికారి నాగరాజు, భద్రతా జమేదార్ రాజశేఖర్ పర్యవేక్షించారు.

నాగలాపురంలో..

నాగలాపురం: ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వేదవల్లి సమేత వేదనారాయణ స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చిపై పురవీధుల్లో ఊరేగించారు. టీడీడీ ఆలయ అధికారులు శ్రీనివాసులు, ఉదయ కుమార్ పర్యవేక్షించారు.

నేటి నుంచి కార్గో వారోత్సవాలు

తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లాలో గురువారం నుంచి నవంబర్ 25వ తేదీ వరకు ఆర్టీసీ కార్గో వారోత్సవాలు నిర్వహించనున్నట్లు డెప్యూటీ సీటీఎం భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. డోర్ డెలివరీపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, 2017 నుంచి కార్గో సేవలు ప్రారంభించామని, నేడు రాష్ట్ర వ్యాప్తంగా రూ.169 కోట్ల రాబడి వస్తోందన్నారు. 10 కిలో మీటర్ల వరకు ప్రస్తుతం డోర్‌డెలివరీ చేస్తున్నట్లు చెప్పారు. కార్గో చార్జీలతోపాటు అదనంగా కేజీకి రూ.15, 1–6 కేజీలకు రూ.25, 6–10 కేజీలకు రూ.30, 10–25 కేజీలకు రూ.40, 25–50 కేజీలకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నట్లు వివరించారు. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్రనాయుడు, కార్గో జిల్లా ఇన్‌చార్జి సురేంద్రబాబు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పుత్తూరు ఆస్పత్రిలో పౌష్టికాహారం తీసుకుంటున్న గర్భిణులు

పుత్తూరు రూరల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, బాలింతలకు 'రోజా చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి విచ్చేసే గర్భిణులు, బాలింతలు కొద్దిసేపు అక్కడే వేచి ఉండాల్సి ఉంటుంది. ఆ సమయంలో వారు భోజనానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు, నగరి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రతి బుధవారం పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా ఈ బుధవారం కూడా చికిత్స నిమిత్తం వచ్చిన గర్భిణులకు, వారి సహాయకులకు వెజిటబుల్ పలావ్, వైట్ రైస్, గుడ్లు, పచ్చడి, సాంబారు, రసం, పెరుగు అన్నం, చిక్కీ, అరటిపండును అందించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రకాష్, ప్రశాంతి, ప్రసాద్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ మెంబర్ నారాయణస్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.